E-11

# భారతీయ కిసాన్ సంఘ్

ఆంధ్రప్రదేశ్

రి.నెం. 134/78

మాధవ సదన్: కాశేశ్వరరావు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520003, ఆంధ్రప్రదేశ్, ఫోన్:9440127151

తేది: 26/12/2017

గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ ఇంటి నెం. 11-4-660,
4వ అంతస్తు సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు -500004.
వారి దివ్యసముఖమునకు.

వార్తా పత్రికలలోని బహిరంగ ప్రకటనకు

శ్రీ Mutyala Jamil Sk Pallayyanaidu
B.K.S. State General Secretary అను నేను సమర్పించు అభ్యంతరములు/ సలహాలు.

1. క్యాటగిరి 5ఎ, 5బిలోని వినియోగదారుల అందరికి ఉచిత విద్యుత్ సరఫరా చేయవలసినదిగా కోరుచున్నాము.

2004వ సంవత్సరములో అప్పటి రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయమునకు రోజుకు 7 గంటలు ఉచిత విద్యుత్ పథకము ప్రవేశ పెట్టినది. మరలా 6 నెలలోపే ఆ పథకమును నీరుకార్చి ఆయకట్టు రైతులకు 2.5 ఎకరములు లోపు గల రైతుల వ్యవసాయ సర్వీసులకు మెట్ట రైతులకు ప్రతి వ్యక్తికి మూడు వ్యవసాయ సర్వీసులకు మాత్రమే రోజుకు 7 గంటలు ఉచిత విద్యుత్ పథకము వర్తించునట్లు పథకమును మార్పు చేసినారు. ఆదాయపు పన్ను ముదింపుదారులకు, అలాగే కార్పోరేటు వ్యవసాయదారులకు ఆయకట్టు (మాగణి) రైతులు 2.5 ఎకరములు పైన కలిగిన రైతులకు మూడు వ్యవసాయ సర్వీసులు కన్నా ఎక్కువ కలిగిన మెట్ట రైతులకు విద్యుత్ చార్జీలు విధించుచున్నారు.

దీనివలన డిస్కంలకు వచ్చు అదనపు ఆదాయము సంవత్సరమునకు 38 కోట్లు మాత్రమే ఇటీవల తెలంగాణ ప్రభుత్వము పై పద్ధతికి స్వస్తి చెప్పి అన్ని వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు, ఉచిత విద్యుత్ సరఫరా చేయుచున్నారు. కావున మన ప్రభుత్వము కూడా వ్యవసాయ రైతుల అందిరికి రోజుకు 7 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయవలసినదిగా కోరుచున్నాము.

2. క్యాటగిరి 5సిలో 1 హెచ్.పి. నుండి 25 హెచ్.పి. వరకు వినియోగదారులందరికి యూనిట్1కి 1.50 పైసల విద్యుత్ చార్జీలు వసూలు చేయవలసినదిగా కోరుచున్నాను.

రైతులలో చిన్న పెద్ద రైతులు అని తేడారాదు. అప్‌ల్యాండ్ ప్రాంత రైతులకు నీరు, భూమిలో 200 మీటర్ల లోతులో లభ్యమగును. అందువలన నీటిని తోడుటకు ఎక్కువ హెచ్.పి. వినియోగించవలయును. మైదాన ప్రాంత రైతులకు నీరు భూమిలో 10 మీటర్లు లోతులో లభ్యము అగును. కావున వారు తక్కువ హెచ్.పి.ని నీరు తోడుటకు ఉపయోగించారు. 5 సిలో 5 హెచ్.పి..< 5 హెచ్.పి. ..> 5 హెచ్.పి అను తేడా లేకుండా 25 హెచ్.పి. వరకు యూనిట్1కి రూ. 1.50 గా నిర్ణయించిన దానివలన డిస్కంలకు అధిక భారము పెద్దగా ఉండదు. ఎక్కువ వినియోగము 5 హెచ్.పి. మరియు

Andhra Pradesh Electricity Regulatory Commission * Hyderabad *
27 DEC 2017
3471
DD/TS

అంతకన్న తక్కువ హెచ్.పి. వినియోగదారులు. కావున మీరు దయవుంచి 5 హెచ్.పి. నుండి 25 హెచ్.పి. వరకు యూనిట్ 1కి 1.50 రూ॥గా నిర్ణయించవలెను.

3. క్యాటగిరి-3లో పౌల్ట్రీ హేచరీస్ మరియు పౌల్ట్రీ ఫీడ్ మిక్సింగ్ ప్లాంటు వలే రొయ్యల చేపల హేచరీస్‌కు మరియు రొయ్యల చేపల ఫీడ్ మిక్సింగ్ ప్లాంటుకు యూనిట్1కి 4.87 పైసలుగా నిర్ణయించవలెను. ఒకప్పుడు హరిత విప్లవము, ఇప్పుడు నీలి విప్లవము మన రాష్ట్రము నీలి విప్లవములో దేశములోనే అగ్రస్థానములో ఉన్నది.

4. క్యాటగిరి-3 లో చెఱకు క్రషింగు యంత్రమునకు ఉచిత విద్యుత్ సరఫరా చేయవలయును. బెల్లం తయారి కూడా చెఱకు వ్యవసాయములో ఒక భాగము దీనివలన డిస్కంలకు పెద్దగా ఆర్థిక భారము ఉండదు.

5. రెగ్యులేషన్ 4/2013ను ఇ.పి.డి.సి.ఎల్.సరిగా అమలు చేయుటలేదు. అది అమలు అగునట్లు చూడవలెను. డిస్కంలకు మిగిలు విద్యుత్ ఉన్నది కనుక హిందుజా, సింహపురి, మీనాక్షి, ఐ.పి.పి. లదగ్గర విద్యుత్ కొనుగోలు చేయకూడదు, అలాగే జెన్‌కో కృష్ణపట్టం వద్ద కూడా విద్యుత్ కొనుగోలు చేయకూడదు దాని విద్యుత్ చాలా ఎక్కువ దర యూనిట్1కి 4.04 పైసలు ఎక్కువ విద్యుత్ ఎక్కువ ధరలకు కొని తక్కువ ధరకు అమ్మి డిస్కంలు నష్టపోవుచున్నవి. గత సంవత్సరము అనగా 17-18లో సుమారు 2208.34 ఎమ్.వి. యూనిట్1కి 2.79 పైసలకు అమ్మి నష్టపోయివి.

6. పవన విద్యుత్ సోలార్ విద్యుత్ కొనుగోలు డిస్కం అమ్మకములో 11 శాతమునకు పరిమితము చేయవలయును.

7. మిగిలు విద్యుత్ ఉన్నది కనుక వ్యవసాయమునకు రోజుకు 9 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వవలయును.

9. డిస్కంలకు మిగులు విద్యుత్ ఉన్నది కనుక పెండింగ్‌లో ఉన్న 75 వేల వ్యవసాయ విద్యుత్ వినియోగదారుల దరఖాస్తులు వెంటనే వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేయవలసినదిగా కోరుచున్నాను.

10. మెట్ట రైతులకు 7.5 హెచ్.పి. స్టార్ మోటారులు సరఫరా చేయవలయును.

11. కాల్ సెంటర్లు తిరిగి పునరుద్ధరించవలెను.

గౌరవ కమీషన్ జరుపు బహిరంగ విచారణలో నా అభ్యంతరములు/ సలహాలు నేరుగా భారతీయ కిసాన్ సంఘము తరపున హాజరయి వ్యక్తిగతముగా విన్నవించదలచుకొన్నాను. కావున నాకు అవకాశము కల్పించవలసినదిగా కోరుచున్నాను.

స్థలము: Aimbapalle
తేది: 26/12/2017

వాది
[signature]

తేది: 26/12/2017

గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ ఇంటి నెం.11-4-660,
4వ అంతస్తు సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు -500004.
వారి దివ్యసముఖమునకు.

వార్తా పత్రికలలో ఈస్టర్న్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ వారిచే ప్రచురించబడిన సంవత్సరములకు ప్రతిపాదించిన టారిఫ్ ప్రతిపాదనలకు నాచే సమర్పించబడిన అభ్యంతరములు/ సలహాలు ఇందు వెంట పొందుపరచుచున్నాను.

వాది : శ్రీ Mutyala Ramil ......... తండ్రి .... Pullyyanaidu .........
........... Ambatipeta ....... పోస్టు .......... Ambatipeta ..... మండలము
.......E. G. D. T. ............ జిల్లా

ప్రతివాది: చీఫ్ జనరల్ మేనేజరు (ప్లానింగ్, పి.పి.ఎ.& ఆర్.ఎ).
ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. ప్రధాన కార్యాలయము, సీతమ్మధార, విశాఖపట్నం-530013.

వాది అయిన శ్రీ Mutyala Ramil ................... అను నేను భారతీయ కిసాన్ సంఘ్ అను స్వచ్ఛంధ సంస్థకు State General Secretary ప్రజా సంక్షేమానికి, నిస్వార్థంగా పనిచేయుచున్నాను. నేను యిందు వెంట పొందుపరచిన విషయములు నాకు తెలిసినంతవరకు యదార్థమని నమ్మి ధృవీకరించుచున్నాను.

స్థలము: Ambatipeta

తేది: 26/12/2017

వాది

(signature)